మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 22.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | ద్వాదశి

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 207 ‖ వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-05. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 7-52 వరకు. నక్షత్రం: మృగశిర తెల్లవారుజామున 4-58 వరకు. వర్జ్యం: ఉదయం 9-43 నుంచి ఉదయం 11-25 వరకు. రాహుకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-34 వరకు. అమృతకాలం: రాత్రి 7-46 నుంచి రాత్రి 9-26 వరకు. కూర్మ ద్వాదశి.





రామ నామం.. ఇది రమ్యమైనది!
రామ నామం.. ఇది భవ్యమైనది!!
రామ నామం.. ఇది పూజ్యమైనది!
రామ నామం.. ఇది పరిమళ మైనది!!
ప్రతి హిందువు నోట శ్రీరామ నామ జపమే..
500 ఏండ్ల కల నెరవేరే శుభ సమయాన
అందరి చూపూ అయోధ్య నగరం వైపే..!
బాలరాముడు కొలువుదీరే సందర్భం వచ్చేసింది!
ప్రాణప్రతిష్ఠకు శుభముహూర్తం ఆసన్నమైనది!!

# అయోధ్య రాముడి అవతరణ నేడే

**మధ్యాహ్నం 12.20 గం.కు ప్రాణప్రతిష్ఠ**

- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో వేడుక
- 7 వేల మందికి పైగా అతిథుల హాజరు
- అయోధ్యలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం
- రేపటి నుంచి భక్తులకు రామయ్య దర్శనం

**రామనామ స్మరణలో హిందువులు**

యావత్తు దేశం వేచిచూస్తున్న సుదీర్ఘ స్వప్నం మరికొన్ని గంటల్లో సాకారం కాబోతున్నది. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి అయోధ్య నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమయ్యే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఒంటి గంటకు ముగియనున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా 7 వేల మందికిపైగా ముఖ్య అతిథుల సమక్షంలో ఈ మహత్తర కార్యం జరుగనున్నది. మంగళవారం నుంచి సాధారణ భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కల్పించనున్నారు.

రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 13 వేల మంది పోలీస్ సిబ్బందితో బహుళ అంచెల బందోబస్తు కల్పించారు. నిరంతర నిఘా కోసం 10 వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటుచేశారు. డ్రోన్లనూ రంగంలోకి దించారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని భారత్‌లోనే కాకుండా విదేశాల్లోని పలు ఆలయాల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. వాషింగ్టన్ డీసీ మొదలుకొని.. పారిస్, సిడ్నీ వరకు దాదాపు 60 దేశాల్లో హిందూ సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

› 7



## నీట్ ఎండీఎస్ వాయిదా

› 12

ఫిబ్రవరి 9న జరగాల్సిన పరీక్ష మార్చి 18కి మార్పు

ఎన్‌బీఈఎంఎస్ ప్రకటన



## 41.4 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

› 8

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాదక ద్రవ్యాల పట్టివేత

జాంబియా మహిళ అరెస్టు



## నకిలీ మందులను గుర్తించండిలా!


కొనే సమయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి

› 8

చిన్న చిన్న వ్యత్యాసాలతో ఔషధాలను గుర్తించొచ్చు

డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్


ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నం. **1800599696**



› 10

## తొలి డార్క్ స్కై పార్క్‌గా పెంచ్ టైగర్ రిజర్వ్

దేశంలోనే అరుదైన గుర్తింపు




# బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్

**బీఆర్ఎస్‌ను లేకుండా చేసే శక్తి ఎవ్వరికీ లేదు**



తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- **బీఆర్ఎస్ లేకుండా చేసేందుకు ఒక్కటైన జాతీయపార్టీలు**
- **బండి సంజయ్, ఆంధ్రజ్యోతి వ్యాఖ్యలే ఇందుకు రుజువులు**
- **నరేంద్రమోదీ, రేవంత్‌రెడ్డికి మాది భయపడే పార్టీ కాదు**
- **కరెంటు బిల్లులు సోనియా కడుతుందని చెప్పిందే రేవంత్**
- **అదే విషయాన్ని నేను గుర్తుచేస్తే విధ్వంస మనస్తత్వమా?**
- **ప్రజలంతా కరెంటు బిల్లులను సోనియాకు పంపించాలి**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పిలుపు**
- **బీఆర్ఎస్‌ను బొందపెట్టే మొనగాడు పుట్టలేదు: కడియం**
- **కాంగ్రెస్‌కు ముందుంది ముసళ్ల పండుగ: మల్లారెడ్డి**
- **కేసీఆర్‌పై ప్రజల్లో ఆదరణ చెక్కు చెదరలేదు: పోచారం**
- **మల్కాజిగిరి నియోజక వర్గ సన్నాహక సమావేశం**

హైదరాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయడానికి ఆ పార్టీలు ఒక్కటవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్, ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ వ్యాఖ్యలు ఇదే విషయాన్ని చెప్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్.. మోదీ, రేవంత్‌రెడ్డికి భయపడే పార్టీ కాదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్‌ను లేకుండా చేసే శక్తి ఎవరికీ లేదని అన్నారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా? అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నిలదీశారు. కరెంటు బిల్లులు › 2వ పేజీలో

## ఎన్నికల్లోపే గ్యారెంటీలు నెరవేర్చాలి

కోడ్ సాకుతో తప్పించుకొనే పనిలో ప్రభుత్వం › 2

మల్కాజిగిరి ఎంపీగా రేవంత్ ఒక్క పనీచేయలేదు

ఈ ఎన్నికల్లో అక్కడ గెలుపు బీఆర్ఎస్‌దే: హరీశ్‌రావు



# బీఆర్ఎస్‌ను ముక్కలు చేస్తం

- **ఆ పార్టీ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తం**
- **గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కిస్తం**
- **100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తం**
- **రాయగిరి ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మారుస్తం**
- **త్వరలో గ్రామానికో వంద ఇందిరమ్మ ఇండ్లు**
- **ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

యాదాద్రి భువనగిరి, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఆ పార్టీని 14 ముక్కలు చేస్తామని ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము తలచుకుంటే 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి సొమ్మును కక్కించి తీరుతామని తేల్చి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నట్టుగా బీఆర్ఎస్‌ను బరాబర్ బొందపెడతామని పేర్కొన్నారు. తాము తిట్టాలనుకుంటే కేటీఆర్ కంటే ఎక్కువే తిడతామని చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు కేటీఆర్ ఒక్కసారైనా హర్షం వ్యక్తం చేశారా? అని ప్రశ్నించారు. తామిచ్చిన ఆరు హామీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గ్రామ సభల ద్వారా గ్రామానికి 100 ఇండ్లు ఎంపికచేసి నిర్మించి ఇస్తామని › 2వ పేజీలో

## రేవంత్ జట్టులో 'సలహా' కొలువులు

› 3

ముగ్గురు ప్రభుత్వ సలహాదారుల నియామకం

ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధిగా వేణుగోపాల్‌రావు



# జేఈఈ మెయిన్ ఇలా ఈజీ!

- **సిలబస్‌పై పట్టు సాధించడం ముఖ్యం**
- **ఈ సమయంలో రివిజన్ బెటర్**
- **విద్యార్థులకు నిపుణుల సలహాలు**
- **24 నుంచి మెయిన్-1 పరీక్షలు**
- **పేపర్-2 అడ్మిట్ కార్డులు విడుదల**

*హైదరాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): జేఈఈ మెయిన్-1 పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 24న పేపర్-2 (ఏ) బీఆర్క్, పేపర్ -2 (బీ) బీ ప్లానింగ్ పేపర్లకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. విద్యార్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్‌ను ఎంటర్‌చేసి అడ్మిట్‌కార్డులను పొందవచ్చు. ఇక పేపర్ -1 (బీటెక్) పరీక్షలు ఈ నెల 27 నుంచి ప్రారంభం అవుతాయి. వీటిని 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహిస్తారు. పరీక్షల నేపథ్యంలో నిపుణుల సూచిస్తున్న జాగ్రత్తలు ఇవీ..*

**సూచనలు, సలహాలు**

- ప్రశ్నలను క్షుణ్ణంగా పరిశీలించాలి. గుడ్డిగా అంచనా వేసి ఆన్సర్లు చేయవద్దు. రాని ప్రశ్నను పట్టుకుని, సమయం వృథా చేసుకోవద్దు.
- పట్టున్న అంశాలపైనే దృష్టిపెట్టడం మంచిది. లేకపోతే సమయం వృథా › 10వ పేజీలో

# ఎండుతున్న ఎస్సారెస్పీ ఆయకట్టు!

- యాసంగి సాగును చుట్టిముట్టిన నీటి కష్టాలు
- కాకతీయ కాల్వ నీళ్లు అందక రైతుల గోస
- కరీంనగర్‌లో అడుగంటుతున్న బావులు, బోర్లు
- అప్పుడే తడారిపోతున్న పంట పొలాలు
- నార్లు, పొలాలను వదిలేస్తున్న అన్నదాతలు

కరీంనగర్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): యాసంగి సాగును నీటి కష్టాలు చుట్టుముట్టాయి. ఉత్తర తెలంగాణకు వరదాయినిగా ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువన కాకతీయ కాలువ కింద సాగు ప్రశ్నార్థకంగా మారింది. కరీంనగర్ జిల్లా పరిధిలోని చొప్పదండి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని చివరి ఆయకట్టుకు సరిపడా నీరు అందక రైతులు అవస్థ పడుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు సమృద్ధిగా నీరు లభించడంతో రైతులు సమృద్ధిగా పంటలు పండించారు. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం ప్రాజెక్టు పరిధిలో యాసంగి పంటలకు 64.18 టీఎంసీల నీటిని అందించాలని ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు.. కాకతీయ ఎగువ కాలువ పరిధిలో 41.43 టీఎంసీల నీటిని ఇవ్వాలని నిర్ణయించారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో గత డిసెంబర్ 18 నుంచి ఆయకట్టుకు నీళ్లు వదులుతున్నారు. నీటి సరఫరాకు › 10వ పేజీలో



**• రెండు రోజులే నీళ్లొచ్చాయి**

పొలంలో దీనంగా కూర్చున్న ఈ రైతు పేరు ఎనుముల తిరుపతి. కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన తిరుపతి ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. వారం పది రోజుల క్రితమే నాట్లు వేశారు. ప్రాజెక్టు నీళ్లపై ఆశలు పెట్టుకున్న తిరుపతి ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నాడు. కాలువ నుంచి ఇప్పటివరకు రెండు తడుల నీళ్లు వదలగా, ఇతని పొలానికి రెండు రోజులు మాత్రమే వచ్చాయి. బావిలో నీళ్లు వాడుకుందామంటే నాలుగైదు గంటలు కూడా నడవకుండానే అడుగంటి పోతున్నది. దీంతో పొలానికి నీళ్లు సరిపోవడం లేదు. ఇప్పటికే నాలుగు మళ్లు తడి ఆరిపోయాయి. ఒక మడిలో నెర్రెలు వస్తున్నాయి. నాలుగైదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పొలం ఎండిపోతుందని తిరుపతి ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల్లోని అనేకమంది రైతుల పరిస్థితి ఇలాగే ఉన్నది. నీటిని విడుదల చేసినప్పుడు పైన ఉన్న డిస్ట్రిబ్యూటర్లను మూసి వేయకుంటే చివరి ఆయకట్టులో ఉన్న తమ పంటలకు నీళ్లందక తీవ్ర నష్టం జరుగుతుందని ఇక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చౌడాపూర్ మండల కేంద్రం చౌరస్తాలో రూ.5 చొప్పున అమ్మకానికి పెట్టిన అంగన్‌వాడీ కేంద్రాల కోడిగుడ్లు

# అంగట్లో అంగన్‌వాడీ గుడ్లు

- **వికారాబాద్ చౌడాపూర్‌లో 5 చొప్పున విక్రయం**
- **వ్యాపారిని కార్యదర్శికి అప్పగించిన గ్రామస్థులు**
- **కేసు నమోదు.. స్వాధీనం చేసుకున్న తహసీల్దార్**

*కులకచర్ల, జనవరి 21: చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం ద్వారా అందించాల్సిన కోడి గుడ్లను ఓ వ్యక్తి అంగట్లో అమ్మకానికి పెట్టాడు. స్థానికులు గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ఆదివారం వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో వెలుగుచూసింది. చౌడాపూర్ మండలం మందిపల్* › 8వ పేజీలో